# తెలుగు రాష్ట్రాల్లో అంబరాన్నంటిన
# నూతన సంవత్సర వేడుకలు

హైదరాబాద్ పెన్ పవర్:తెలుగు రాష్ట్రాల్లో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. టపాసుల మోతలు.. యువత కేరింతల నడుమ తెలుగు రాష్ట్రాల్లో కొత్త సంవత్సరం వేడుకలు అంబరాన్నంటాయి. 2024కి ముగింపు పలుకుతూ సంబరాలు నిర్వహించారు. 2025కి స్వాగతం పలుకుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖ, వరంగల్, తిరుపతి, నిజామాబాద్, ఖమ్మం వంటి నగరాల్లో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. డ్యాన్స్‌లతో యువత అదరగొట్టారు.




10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

బుధవారం 1 జనవరి 2025 పేజీలు 8


# పలుకుబడితో..! ప్రభుత్వ భూమికి ఎసరు..!!

## సర్వే నెం.227 ప్రభుత్వ స్థలాన్ని 2022-23లో ధరణీ రిజిస్ట్రేషన్‌లు.. పట్టాపాసు బుక్కులు జారీ..

- దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో రెండు జేసిబిలతో చదును..
- బహుదూర్‌పల్లి నుండి బౌరంపేట్ వెళ్ళేదారిలోని 227 ప్రభుత్వ స్థలంలో 3 రోజులుగా పనులు..
- తమకు పట్టా ఉందంటూ పట్టపగలే జేసిబితో పనులు చేస్తున్నా పట్టించుకోని తహశీల్దార్..



బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో జేసిబితో పనులు..



జేసిబితో చదును చేసిన ప్రభుత్వ స్థలం..

-2లో

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 31:రూ.2 వేలకోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని ముగ్గరు కలెక్టర్‌ల హయాంలో తప్పుడు రిజిస్ట్రేషన్‌లతో పలుకుబడి ఉన్నోళ్ళకి పట్టం కట్టారు..! గత ఇరవై ఏళ్ళుగా ఏ కలెక్టర్‌లు, తహశీల్దార్‌లు చేయలేని సాహసం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ ముగ్గురు కలెక్టర్‌లు, తహశీల్దార్‌ల పిరియేడులో ధరణీ రిజిస్ట్రేషన్‌లు..! హైకోర్టు ఆర్డర్‌లతో సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు చేసిన విషయం తెలిసిందే..! ధరణీ లోపాలు అక్రమార్కులకు వరంగా మారింది.. 2022 డిసెంబర్ 20న అప్పటి కలెక్టర్ ఎస్.హరీష్ హయాంలో సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో మొదలైన ధరణీ రిజిస్ట్రేషన్‌లు.. ఆతర్వాత వచ్చిన కలెక్టర్ అమోయ్ కుమార్ హయాంలోనూ మరికొన్ని ధరణీ రిజిస్ట్రేషన్‌లు 2023 అక్టోబర్ 11న చివరి ధరణీ రిజిస్ట్రేషన్ చేశారు.. ఎన్నికల కోడ్‌లో భాగంగా కలెక్టర్‌ల బదిలీతో కలెక్టర్ గౌతమ్ పోట్రు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా వచ్చిన వెంటనే..! బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలోని సాయినాథ్ సొసైటీలోని ప్లాట్‌లు హైకోర్టు పరిధిలో ఉన్నప్పటికీ 2024 జనవరి 8న సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్ ప్రభుత్వ స్థలం అయినప్పటికీ బహిరంగంగానే, ఐదు ప్లాట్‌లు మేడ్చల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు చేసినప్పటికీ..! జిల్లా కలెక్టర్ గౌతమ్ చర్యలు తీసుకోకపోవడం విశేషం..

# గాగిల్లాపూర్ 214లో.. ఫోటోషూట్ చర్యలు..

## కమిషనర్ సత్యనారాయణ.. టిపిఎస్ సంజునా ఆధ్వర్యంలో పాక్షిక చర్యలు..

- ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతుంటే..! దుండిగల్ తహశీల్దార్ ఏం చేస్తున్నట్లు..?
- కమిషనర్'టిపిఎస్ అక్రమ నిర్మాణాలపై స్పందించక పోయినా..! గాగిల్లాపూర్‌లో స్పందించారు..
- నేతల మెప్పుపొందే చర్యలు తీసుకున్నట్టుంది..!కబ్జాదారులకి సహకరించి నట్లుంది..!
- కూల్చివేతల డ్రామా ప్రక్రియ సక్సెస్.. ఒక పిల్లర్‌పై ఫోటోషూట్ చర్యలు..!వీరి తీరు మారేదెప్పుడు..?
- కబ్జాదారులపై ల్యాండ్ గ్రాబింగ్ కేసుల నమోదు ఊసేలేదు..!కమిషనర్‌కి ఫోన్ చేస్తే ఎత్తనే లేదు..!
- సోమవారం కూల్చివేతలు చేపట్టిన ఫోటోలు.. మంగళవారం రిలీజ్ చేశారు.. గోప్యమెందుకు..?



- దుండిగల్ గండిమైసమ్మ మండలం గాగిల్లాపూర్ సర్వే నెం.214 ప్రభుత్వ భూమిలో కబ్జా తతంగం..
- ఈ వ్యవహారంలో ఓ కాంగ్రెస్‌పార్టీ నేత అండతో, గల్లీ నాయకుడు కబ్జా చేస్తున్నట్లు సతీష్ ఫిర్యాదు..
- ప్రభుత్వ భూమిలో దర్జాగా పిల్లర్‌లు నిర్మించి మరీ కబ్జా చేయడంపై మాజీ ఎమ్మెల్యే కూనా సీరియస్..
- దుండిగల్ తహశీల్దార్‌కి, మున్సిపల్ కమిషనర్‌కి, కబ్జాపై కూనా శ్రీశైలంగౌడ్ ఫోన్‌లో ఫిర్యాదు..
- పార్టీలకు అతీతంగా కబ్జాలపై చర్యలు తీసుకోవాలని అధికారులకి సూచించిన కాంగ్రెస్ నేత శ్రీశైలంగౌడ్.

-3లో

# అందుకే కేటీఆర్‌పై కేసు నమోదు చేశాం

## ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో హైకోర్టుకు ఏసీబీ

- ఈ-కార్ రేసింగ్‌లో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు
- నిబంధనలకు విరుద్ధంగా డబ్బు చెల్లింపులు జరిగాయన్న ఏసీబీ
- ఫార్ములా ఈ-ఆపరేషన్స్ సంస్థను ఎఫ్ఐఆర్‌లో చేర్చారా? అని అడిగిన హైకోర్టు
- కేటీఆర్ ఎక్కడా లబ్ధి పొందలేదన్న న్యాయవాది సిద్ధార్థ్ దవే

-4లో



# పలుకుబడితో..!


# ప్రభుత్వ భూమికి ఎసరు..!!

## సర్వే నెం.227 ప్రభుత్వ స్థలాన్ని 2022-23లో ధరణీ రిజిస్ట్రేషన్‌లు.. పట్టాపాసు బుక్కులు జారీ..

బహదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో జేసిబితో పనులు..



ప్రభుత్వ భూమిలోని పచ్చని చెట్లను జేసిబితో ధ్వంసం చేసిన దృశ్యం..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 31:** రూ.2 వేలకోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని ముగ్గరు కలెక్టర్‌ల హయాంలో తప్పుడు రిజిస్ట్రేషన్‌లతో పలుకుబడి ఉన్నోళ్ళకి పట్టం కట్టారు..! గత ఇరవై ఏళ్ళుగా ఏ కలెక్టర్‌లు, తహాశీల్దార్‌లు చేయలేని సాహసం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ ముగ్గురు కలెక్టర్‌లు, తహాశీల్దార్‌ల పిరియేడులో ధరణీ రిజిస్ట్రేషన్‌లు..! హైకోర్టు ఆర్డర్‌లతో సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు చేసిన విషయం తెలిసిందే..! ధరణీ లోపాలు అక్రమార్కులకు వరంగా మారింది.. 2022 డిసెంబర్ 20న అప్పటి కలెక్టర్ ఎస్.హరీష్ హయాంలో సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో మొదలైన ధరణీ రిజిస్ట్రేషన్‌లు.. ఆతర్వాత వచ్చిన కలెక్టర్ అమోయ్ కుమార్ హయాంలోనూ మరికొన్ని ధరణీ రిజిస్ట్రేషన్‌లు 2023 అక్టోబర్ 11న చివరి ధరణీ రిజిస్ట్రేషన్ చేశారు.. ఎన్నికల కోడ్‌లో భాగంగా కలెక్టర్‌ల బదిలీతో కలెక్టర్ గౌతమ్ పోట్రు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా వచ్చిన వెంటనే..! బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలోని సాయినాథ్ సొసైటీలోని ప్లాట్‌లు హైకోర్టు పరిధిలో ఉన్నప్పటికీ 2024 జనవరి 8న సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్ ప్రభుత్వ స్థలం అయినప్పటికీ బహిరంగంగానే, ఐదు ప్లాట్‌లు మేడ్చల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు చేసినప్పటికీ..! జిల్లా కలెక్టర్ గౌతమ్ చర్యలు తీసుకోకపోవడం విశేషం..

- దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో రెండు జేసిబిలతో చదును..
- బహుదూర్‌పల్లి నుండి బౌరంపేట్ వెళ్ళేదారిలోని 227 ప్రభుత్వ స్థలంలో 3 రోజులుగా పనులు..
- తమకు పట్టా ఉందంటూ పట్టపగలే జేసిబితో పనులు చేస్తున్నా పట్టించుకోని తహాశీల్దార్..

జేసిబితో చదును చేసిన ప్రభుత్వ స్థలం..



### ఇళ్ళ స్థలాలను వ్యవసాయ భూమిగా..! ధరణీ రిజిస్ట్రేషన్‌లు..

చట్టంలోని లొసుగులతో ప్రభుత్వ భూమిని కబ్జాదారులకు ధరణీ రిజిస్ట్రేషన్‌లు చేశారు.. అదికూడా ఇండ్ల స్థలాలుగా చూపిస్తున్న ప్లాట్లను వ్యవసాయ భూమిగా గుంటలలో ధరణీ రిజిస్ట్రేషన్‌లు చేశారు.. ఆతర్వాత వెంటనే మళ్ళీ నాలా కన్వర్శన్ చేశారు.. ఒక ప్రభుత్వ భూమిని లాజిక్‌గా వ్యవహరించి,పలుకుబడితో కట్టబెట్టేందుకు చిత్రవిచిత్రంగా రిజిస్ట్రేషన్‌లు చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.. ఇరవై ఏళ్ళుగా చేయలేని పనికి 2022 డిసెంబర్ 20న ముహూర్తం పెట్టారు.. ఈ వ్యవహారంలో కోట్ల రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు వచ్చాయి.. ఏదిఏమైనప్పటికీ రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి విధుల్లో ఉన్నారా..? లేక కబ్జాదారులకు సహకరించడానికా..? అంటూ సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. మరోవైపు ధరణీ రిజిస్ట్రేషన్‌లతో సహకరించి నారు పోసిన అధికారులు..! ఇప్పుడు చదును చేసుకోవడానికి పరోక్షంగా సహకరిస్తున్నారా..? అంటూ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..

### సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో జేసిబితో చదును చేస్తున్న వైనం..

బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి మొత్తం 353.35 ఎకరాలు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు అధికారికంగా చెప్పిన సమాచారమే.. అయితే బౌరంపేట్ వెళ్ళేదారిలో ఉన్న 227 ప్రభుత్వ భూమిలో..! గత మూడు రోజులుగా, జేసిబితో చెట్లను, పొదలను తొలగించి,పెద్ద పెద్ద బండ రాళ్ళను చదును చేస్తున్నారు.. ఈవిషయంపై "పెన్ పవర్" ప్రతినిధికి అందిన సమాచారంతో ఆరాతీయగా..! ఒక జేసిబితో యధేచ్ఛగా పనులు చేయడం గమనార్హం.. స్థానికుల సమాచారంతో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్‌కు ఫోటో,వీడియో ఆధారాలతో సమాచారాన్ని చేరవేయగా సంబంధిత దుండిగల్ తహాశీల్దార్‌కు చర్యలకు ఆదేశించినట్లు ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ పెన్ పవర్ ప్రతినిధితో తెలిపారు.. త్వరలో గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 214 ప్రభుత్వ భూమిలో కబ్జాను..! బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 లో జేసిబితో చదును చేసిన స్థలాన్ని సందర్శించి పరిశీలిస్తానని ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ తెలిపారు.

227 సర్కారు స్థలంలో జేసిబితో చదును..





# గాగిల్లాపూర్ 214లో...

# ఫోటోషూట్ చర్యలు

## కమిషనర్ సత్యనారాయణ..
## టిపిఎస్ సంజునా ఆధ్వర్యంలో పాక్షిక చర్యలు..

కబ్జాదారులకు సహకారంగా..
కూల్చివేయకుండా వదిలేసిన నిర్మాణం..



మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో
గాగిల్లాపూర్ ఫోటోషూట్ చర్యలు..



**మాధవ్ పత్తి..**
**మేడ్చల్ జిల్లా బ్యూరో,**
**పెన్ పవర్, డిసెంబర్ 31:**

ప్రభుత్వ భూముల పరిరక్షణకై ఉన్న రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నట్లు.. ఎవరైనా ఫిర్యాదులు ఇస్తేనే చర్యలు తీసుకుంటారా..? పత్రికల్లో వార్తలు వస్తేనే స్పందింస్తారా..? రెవెన్యూ అధికారుల విధులేంటి.? ఈ కబ్జాల బాగోతంపై ఎవరి ప్రమేయం ఉంది.. రెవెన్యూ అధికారులకు తెలియకుండా ఈ కబ్జాలు జరిగే అవకాశం ఉందా..?దుండిగల్ మండలంలో తహశీల్దార్, గాగిల్లాపూర్‌కి ఆర్ఐ ఉన్నట్టా.. లేనట్టా..? కూల్చివేతలు చేపట్టిన వెంటనే బాధ్యతగా మీడియాకు సమాచారం ఎందుకు ఇవ్వడం లేదు..? ప్రభుత్వ భూముల పరిరక్షణ విఫలమైందని ఉన్నతాధికారులకు తెలిసిపోతుందని చర్యలు గోప్యంగా ఉంచుతున్నారా..? దుండిగల్ మున్సిపల్ అధికారుల తీరు మారెదెన్నడు..? అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోకపోయినా..! ప్రభుత్వ భూమిలో "అక్రమ కట్టడంపై" కమిషనర్, టిపిఎస్ ఫోటోషూట్ చర్యలతో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.. అధికార పార్టీ ఏదైనా, నాయకుల అక్రమ నిర్మాణాలు అంటే కమిషనర్ సార్ కాస్త ప్రత్యేక శ్రద్ధతో సహకరించి కాపాడటం అందరికి తెలిసిందే..

- దుండిగల్ గండిమైసమ్మ మండలం గాగిల్లాపూర్ సర్వే నెం.214 ప్రభుత్వ భూమిలో కబ్జా తతంగం..
- ఈ వ్యవహారంలో ఓ కాంగ్రెస్‌పార్టీ నేత అండతో, గల్లీ నాయకుడు కబ్జా చేస్తున్నట్లు సతీష్ ఫిర్యాదు..
- ప్రభుత్వ భూమిలో దర్జాగా పిల్లర్‌లు నిర్మించి మరీ కబ్జా చేయడంపై మాజీ ఎమ్మెల్యే కూనా సీరియస్..
- దుండిగల్ తహశీల్దార్‌కి, మున్సిపల్ కమిషనర్‌కి, కబ్జాపై కూనా శ్రీశైలంగౌడ్ ఫోన్‌లో ఫిర్యాదు..
- పార్టీలకు అతీతంగా కబ్జాలపై చర్యలు తీసుకోవాలని అధికారులకి సూచించిన కాంగ్రెస్ నేత శ్రీశైలంగౌడ్.

- ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతుంటే..! దుండిగల్ తహశీల్దార్ ఏం చేస్తున్నట్లు..?
- కమిషనర్'టిపిఎస్ అక్రమ నిర్మాణాలపై స్పందించక పోయినా..! గాగిల్లాపూర్‌లో స్పందించారు..
- నేతల మెప్పుపొందే చర్యలు తీసుకున్నట్టుంది..!కబ్జాదారులకి సహకరించి నట్లుంది..!
- కూల్చివేతల డ్రామా ప్రక్రియ సక్సెస్.. ఒక పిల్లర్‌పై ఫోటోషూట్ చర్యలు..!వీరి తీరు మారేదెప్పుడు..?
- కబ్జాదారులపై ల్యాండ్ గ్రాబింగ్ కేసుల నమోదు ఊసేలేదు..!కమిషనర్‌కి ఫోన్ చేస్తే ఎత్తనే లేదు..!
- సోమవారం కూల్చివేతలు చేపట్టిన ఫోటోలు.. మంగళవారం రిలీజ్ చేశారు.. గోప్యమెందుకు..?


## మొక్కుబడి చర్యలు దేనికి సంకేతం..?

గాగిల్లాపూర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయం పక్కనే ఉన్న సర్వే నెంబర్ 214 ప్రభుత్వ భూమిలోని 1500 గజాల ఆక్రమణకు ప్రతిఒక్కరికి ముడుపులు ముట్టాయని..! సంబంధిత కబ్జాదారులు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఆరోపణలు వస్తుండగా..! నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత ఈ కబ్జాకు అండగా ఉన్నట్లు తెలిసిందే.. సోమవారం రెవెన్యూ, మున్సిపల్ అధికారుల కూల్చివేతలు కేవలం ఫోటోషూట్ చర్యలుగానే తెలుస్తుంది.. మరోవైపు ఈ 1500 గజాల ప్రభుత్వ భూమి కబ్జాపై అడంకిని తొలగించిన తర్వాతే.. సోమవారం పాక్షిక చర్యలతో కమిషనర్ సత్యనారాయణ వెనుదిరిగారని స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఎవరెన్ని ఫిర్యాదులు చేసినా, కబ్జా మాత్రం ఆపలేరని సంబంధిత కబ్జాదారులు సవాల్ విసురుతున్నారని సమాచారం.. ఒక పిల్లర్ కూల్చివేతలే అధికారుల సహకారానికి నిదర్శనం అంటూ ఆరోపిస్తున్నారు.

మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 214 ప్రభుత్వ భూమిని దాదాపుగా కబ్జాదారులకు సొంతం చేసిన ఘనత రెవెన్యూ అధికారులకే దక్కుతుంది.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనూ గల్లినాయకులకి కూడా పెత్తనం అప్పగించి, గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 214 ప్రభుత్వ భూమిని సొంతం కబ్జాచేశారు.. అప్పట్లోనే సుమారు 10 ప్రభుత్వ బోర్డులు పెట్టినప్పటికీ, కబ్జాలను రెవెన్యూ అధికారులు అరికట్టలేక పోయారు.. పెట్టిన హెచ్చరిక బోర్డులు మాయమై, సర్కార్ జమీన్ కబ్జాదారుల ఆధీనంలో రియల్ ఎస్టేట్ దందాలు కొనసాగుతున్నాయి.. ఇప్పుడు కాంగ్రెస్ నేతల హవా కొనసాగుతుందని ప్రస్తుత కబ్జాతో తేటతెల్లం అయింది.. అయినప్పటికీ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత కూనా శ్రీశైలంగౌడ్ ఫిర్యాదుతో..! సోమవారం రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చేపట్టిన మొక్కుబడి, పాక్షిక చర్యలు కబ్జాదారులకు సహకరించే విధంగా ఉన్నాయని స్పష్టమవుతుంది.. కోట్లు విలువైన ప్రభుత్వ స్థలంపై..! సంబంధిత అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఉలుకూ పలుకూ లేకుండా వ్యవహరిస్తోంది..! సుమారు 1500 గజాల ప్రభుత్వ స్థలం కబ్జాపై "ఫోటోషూట్" కూల్చివేతలు ఎవరిని ఉద్ధరించడానికో అర్థం కావడం లేదని..! సర్వత్రా విమర్శలు వస్తున్నాయి..







పెన్ పవర్
తెలంగాణ రౌండప్
29 డిసెంబర్ 2024
కబ్జాల కదన రంగంలో..!
కాంగ్రెస్ నాయకుల ఆరంగేట్రం..?

గాగిల్లాపూర్ 214 ప్రభుత్వ స్థలం కబ్జాపై ఆకుల సతీష్ ఫిర్యాదు వార్త..


2 తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP | పెన్ పవర్ | 29 ఆదివారం, డిసెంబర్ 2024
కబ్జాల కదన రంగంలో..! కాంగ్రెస్ నాయకుల అరంగేట్రం..?
పోటీలో గెలవకపోయినా..! ఆనేత సిఫార్సులతో దిట్టి..!
తెలంగాణలో గిర్మాపూర్-యాదాద్రి ఆర్ఆర్ఆర్ పనులకు టెండర్లు పిలిచిన కేంద్రం


2 తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP | పెన్ పవర్ | 30 సోమవారం, డిసెంబర్ 2024
కాంగ్రెస్‌పార్టీ పరువు తీస్తే..!
ఉపేక్షించేది లేదు..
సంఘాలుకో న్యాయం..? సామాన్యులకో న్యాయమా..?

పార్టీలకు అతీతంగా అధికారులు కబ్జాలపై చర్యలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్ వార్త..

## 2025 కు స్వాగతం..



గోగులపాటి కృష్ణమోహన్.. సీనియర్ జర్నలిస్టు..

కాలగమనములో మరో సంవత్సరం కలిసిపోతుంది...
కొత్త ఆశలు, ఆసక్తులు రేకెత్తిస్తూ వచ్చిన 2024....
అరకొర సంతోషాలనే అందించి పోతుంది..
చాలామంది అంటున్నట్టు ఆంగ్ల సంవత్సరాదికి..
"ఆదీ..అంతం" లేదనే చెప్పొచ్చు...
ఎప్పుడు పుట్టిందో.. ఎలా పుట్టిందో ...
ఎవరు దీనికి నాంది పలికారో.. చరిత్రే తెలపాలి..కానీ
అన్ని శకాలను తనలో ఇముడ్చుకొని కొత్త శకానికి నాంది
పలికి చరిత్ర సృష్టించింది ఈ క్రీస్తుశకం....
ఇది ముమ్మాటికి వాస్తవం...

హైందవులైనా.... హైందవేతరులైనా....
అంగ్లేయులైనా.... అరబ్బులైనా...
తమ శకాలు.... క్యాలెండర్లు ఎన్నున్నా
ఈ ఆంగ్ల క్యాలెండర్‌ను అనుసరించక తప్పడంలేదు....
పుట్టినరోజు నుండి చచ్చిన రోజు వరకు
తిథివారనక్షత్రాలు ఉన్నప్పటికీ....
తేదీలను అనుసరించక తప్పడం లేదు....

ఋతువులతో పనిలేదు.
సూర్యోదయ సూర్యాస్తమయాలతో సంబందంలేదు...
ఘడియ విఘడియలంటే తెలియరాదు....
కేవలం
గడియారంలోని గంటలతోనే సంబంధం పెట్టుకొని
మనల్ని తనతో పాటు కలుపుకొని
ముందుకు వెళ్తుంది ఈ ఆంగ్లసంవత్సరం.....

మనం కూడా దీనకి ఎంతగా దాసోహం అయ్యామంటే....
నెలాఖరవ్వగానే జీతాలని....
పుట్టినరోజులనిజి
పెళ్లిరోజులనిజి
ప్రారంబాలు, ఆరంబాలు...
సెలవులు... యాత్రలు
బుకింగులు.... పిక్నిక్లు....
ఇలా అన్నీ ఈ ఆంగ్ల క్యాలెండర్ మీదే ఆదారపడ్డాము....
ఇది అతిశయోక్తి కాదు....

అంతమాత్రాన....
కొత్తసంవత్సరం పేరుతో....
పబ్బుల్లో తాగుతూ.... క్లబ్బుల్లో ఆడుతూ.... తూలుతూ...
తిరుగుతూ...
అర్ధనగ్న ప్రదర్శనలు, నృత్యాలతో తాగి
తందనాలాడుతూ.... చిత్తుగా చిందులువేస్తూ...
పాశ్చాత్య సంస్కృతిని పెంచి పోషించి....
రాత్రిళ్ళు మందుకిక్కులతో
మగువలతో యువత రోడ్లపై తిరుగుతూ....
సంబరాల పేరుతో....
కోట్లకొద్దినోట్లు ఖర్చుపెట్టి....
జేబులకు తూట్లుపెట్టి...
విషాదాలను మిగిల్చుకోకుండా....
కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదాం....
అందుకే
మరో క్యాలెండర్ మార్పు చేసేముందు..
గతస్మృతులను నెమరేసుకుంటూ
మిగిలిన ఆశలు.... ఆశయాలు నెరవేరాలని.....
తీరని కోరికలు తీర్చాలని....
సుఖసంతోషాలకు నిలయమవ్వాలని....
కోరుకుంటూ.....
మన సంస్కృతి సాంప్రదాయాలను తుంగలో తొక్కకుండా...
మరో ఆంగ్ల సంవత్సరం 2025 కి స్వాగతం
పలుకుదాం....

మీ
గోగులపాటి కృష్ణమోహన్
(కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు, సమాజ సేవకుడు,)
9700007653

# పోలీసులకు నూతన సంవత్సర క్యాలెండర్ అందజేత..

## శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, సలహాదారు ఆధ్వర్యంలో..





**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, డిసెంబర్ 31:** శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘ అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ ముఖ్య సలహాదారుడు సీనియర్ రిపోర్టర్ సర్వేపల్లి రమేష్ కుమార్‌లు మంగళవారం సూరారం సిఐ భరత్ కుమార్, ఎస్సై వెంకటేశ్వర్లు, జీడిమెట్ ట్రాఫిక్ సిఐ శ్రీనివాసులకు అందజేశారు.

ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ క్యాలండర్లో తిధివార నక్షత్రాలతో పాటు సామాన్యులకు అవసరమైన ముఖ్య సమాచారాన్ని కూడా పొందుపరచడం గొప్ప విషయమని అన్నారు.. ఈ సందర్భంగా అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ముఖ్య సలహాదారుడు రమేష్ సర్వేపల్లి పోలీస్ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# అందుకే కేటీఆర్‌పై కేసు నమోదు చేశాం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఆరోపణలు ఏమిటంటూ హైకోర్టు... ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. బీఆర్ఎస్ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా డబ్బు చెల్లింపులు జరిగాయని కోర్టుకు ఏసీబీ న్యాయవాది తెలిపారు. అవినీతి నిరోధక చట్టం, నేరపూరిత కుట్ర సెక్షన్లు నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకే కేటీఆర్‌పై కేసు నమోదు చేశామన్నారు.

ఫార్ములా ఈ-ఆపరేషన్స్ సంస్థను ఎఫ్ఐఆర్‌లో చేర్చారా? అని హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. ఎవరెవరి మధ్య ఒప్పందం జరిగిందని అడిగింది.

ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో పౌండ్ల రూపంలో రూ.46 కోట్ల చెల్లింపులు జరిగినా ఆర్బీఐ నిబంధనలు పాటించలేదని ఏసీబీ ఆరోపించింది. హెచ్ఎండీఏ నుంచి రూ.10 కోట్లకు మించి చెల్లిస్తే ఆర్థిక శాఖ నుంచి అనుమతి ఉండాలని పేర్కొంది. కానీ ఎవరి అనుమతు లేకుండానే రూ.54 కోట్లు చెల్లించారని ఏసీబీ పేర్కొంది. ఎన్నికల కోడ్ ఉండగానే రేసు నిర్వహణకు ఒప్పందం చేసుకున్నారని కౌంటర్‌లో ఆరోపించింది. డబ్బు చెల్లింపులో సెక్రటేరియేట్ బిజినెస్ రూల్స్ పాటించలేదని పేర్కొంది. డబ్బు చెల్లింపు నోట్ ఫైల్‌లో మంత్రి హోదాలో కేటీఆర్ సంతకం చేసినట్లు తెలిపారు.

**కేటీఆర్ ఎక్కడా లబ్ధి పొందలేదు: న్యాయవాది సిద్దార్థ దవే**

కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు ఎఫ్ఐఆర్‌కు వర్తించవని హైకోర్టుకు తెలిపారు. ఫార్ములా ఈ-కార్ రేస్ నిర్వహణ ఒప్పందంలో అధికారి సంతకం చేసినట్లు చెప్పారు. ఒప్పందంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సంతకం చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో ఆ శాఖకు మంత్రిగా ఉన్న కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదన్నారు. ఈ వ్యవహారంలో కేటీఆర్ ఎక్కడా లబ్ధి పొందలేదని కోర్టుకు తెలిపారు. అవినీతి జరిగినట్లుగా కూడా ఆధారాలు చూపించలేదని వెల్లడించారు. వాదనల సందర్భంగా పలు తీర్పులను సిద్ధార్థ దవే చదివి వినిపించారు. కేటీఆర్‌పై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేయాలని కోరారు. కాగా, భోజనం విరామం తర్వాత ఏజీ వాదనలు వినిపించనున్నారు.

# వైకుంఠ ఏకాదశికి భారీగా ఏర్పాట్లు

**తిరుమల, డిసెంబర్ 31, పెన్ పవర్:** తిరుమలలో వైకుంఠ ఏకాదశికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమయంలో అన్నిరకాల ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టీటీడీ ఈవో స్పష్టం చేశారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తామని చెప్పారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని 2025 జనవరి 10 నుంచి శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. జనవరి 19వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు ఈ అవకాశం ఉంటుంది. ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని ఆలయన ఈవో జె.శ్యామల రావు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి కీలక విషయాలను వెల్లడించారు. అన్నిరకాల ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దవుతాయని చెప్పారు. ఈవో చెప్పిన ముఖ్య విషయాలు ఇక్కడ చూడండి? దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తారు. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలను రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతారోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు ఇస్తారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్ల ద్వారా టోకెన్లు మంజూరు చేస్తారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేస్తారు. తదుపరి రోజులకు (13 నుండి 19వ తేదీ వరకు) ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, బైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేస్తారు. దర్శన టోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేయడమైనది.

## మన ఐటీ ఆఫీసులో పులి ఉంది.. ఇంట్లో నుంచే పని చేయండి : ఇన్ఫోసిస్ ప్రకటన




**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్..తన బెంగళూరు బ్రాంచ్ఉద్యోగులకు వార్నింగ్ మెయిల్స్ పంపించింది. మీరు ఆఫీసుకు రావొద్దు.. ఇంటికానుంచే పనిచేయం డి..మేం చెప్పేదాక ఆఫీసుకు రావొద్దు..ఎవ్వరూ(ఏ ఎంప్లాయీ కూడా) రూల్స్ అతిక్రమించొద్దు..అతిక్రమిస్తే ప్రమాదం పడతారు అని హెచ్చరించింది.. స్వయంగా హెఆర్ డిపార్టుమెంట్ అందరు ఉద్యోగులకు మెయిల్స్ పంపించింది.. ఇంతకీ ఇన్ఫోసిస్ ఎందుకు ఉద్యోగులకు అలా లెటర్లు పంపించింది.. బెంగళూరు ఇన్ఫోసిస్ లో ఏంజరుగుతోంది..?
ఇన్ఫోసిస్ మైసూరు క్యాంపస్ లో అనుకోని అతిథులు సంచరిస్తున్నారు. దీంతో డిసెంబర్ 31న ఉద్యోగులందరూ ఇంటినుంచే పనిచేయాలని కంపెనీ హెచ్ఆర్ డిపార్టుమెంట్ మెయిల్స్ పంపింది. అంతేకాదు క్యాంపస్ భద్రతకోసం అటు అటవీశాఖ, ఇటు టాస్క్ ఫోర్స్ సిబ్బంది మోహరించింది. ఎందుకు ఏమిటీ అని పూర్తి మెయిల్ చదివితే.. అసలు విషయం తెలిసింది. హెబ్బాల్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న మైసూరు ఇన్ఫోసిస్ క్యాంపస్ రిజర్వ్ ఫారెస్ట్ కు సమీపంలో ఉంది. ఈ ప్రాంతం చిరుతపులులకు నిలయం.. అప్పుడప్పుడు క్యాంపస్ ఆవరణలో కూడా దర్శనమిస్తుంటాయి. ఈక్రమంలో రెండూ మూడు రోజులుగా క్యాంపస్ ఆవరణలో తిరుగుతుండటంతో ఉద్యోగులకు భయం పట్టుకుంది. మైసూర్ ఇన్ఫోసిస్ లో చిరుతపులి సంచారం కొత్తేమి కాదు.. గతంలో కూడా ఓసారి క్యాంపస్ ఆవరణలోకి వచ్చి హల్ చల్ చేసింది. 2011లో ఓ సారి క్యాంపస్ లోకి రావడంతో ఉద్యోగులు సిబ్బంది భయంతో పరుగులు పెట్టారు. ఇప్పుడు మరోసారి క్యాంపస్ ఆవరణలో కనిపించడంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది.. ఎంప్లాయీస్ సేఫ్టీ కోసం.. ఉద్యోగులకు వర్క్ ఫ్రం హెూం ప్రకటించడమే కాకుండా.. క్యాంపస్ ఆవరణలోకి చిరుత రాకుండా అటు అటవీశాఖ, ఇటు టాస్క్ ఫోర్స్ సిబ్బందితో ముందస్తుగా భద్రత చర్యలు చేపట్టింది మైసూర్ఇన్ఫోసిస్ కంపెనీ.

# వాళ్లు మాత్రమే 2025కి 16 సార్లు స్వాగతం పలుకుతారని తెలుసా!?

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచ దేశాలు 2025 కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతున్నాయి! అన్నింటికంటే ముందు పసిఫిక్ మహాసముద్రంలోని కిరిబాటి దీవులు 2025కి స్వాగతం పలికాయి. భానుడి కిరణాలు మొదట పడే పసిఫిక్ మహా సముద్ర ప్రాంత దేశాలు మొదట కొత్త ఏడాది సంబరాలు జరుపుకుంటాయి. ఆఖరున హౌలాండ్ వంటి దీవులు కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి.
ఒక్కో దేశం ఒక్కోసారి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతాయి. ప్రపంచ దేశాల్లోని ప్రజలు 2025కు ఒకేసారి స్వాగతం పలకగలుగుతారు! కానీ వ్యోమగాములు మాత్రం 16 సార్లు కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతారు.




అంతరిక్షంలో ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ గంటకు 28 వేల కిలోమీటర్లు తిరుగుతుంది.

ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ గంటకు 28 వేల కిలోమీటర్లు తిరుగుతూ 90 నిమిషాల్లో భూమిచుట్టూ ఒక రౌండ్ పూర్తి చేసుకుంటుంది. అంటే 24 గంటల్లో భూమిచుట్టూ 16 సార్లు తిరుగుతుంది. అందుకే వ్యోమగాములకు కొత్త ఏడాదికి 16సార్లు స్వాగతం పలికే అవకాశం ఉంటుంది. వ్యోమగాములు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి సూర్యోదయాన్ని, ప్రతి 45 నిమిషాలకు ఒకసారి సూర్యాస్తమయాన్ని చూస్తారు.

# 'వివాద్ సే విశ్వాస్' స్కీమ్ గడువు పొడిగింపు




**హైదరాబాద్ పెన్ పవర్:**తక్కువ స్థాయి పన్ను వివాదాలను సులభంగా పరిష్కరించుకునేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వివాద్ సే విశ్వాస్' స్కీమ్ గడువును ఆదాయ పన్ను విభాగం పొడిగించింది. నిజానికి ఇవాళ్టితో (2024 డిసెంబర్ 31) ఈ స్కీమ్ డెడ్‌లైన్ ముగియాల్సి ఉంది. అయితే, మరో 15 రోజులపాటు చెల్లింపుదార్లకు అవకాశం కల్పించింది. 2025 జనవరి 15 వరకు గడువును పెంచుతున్నట్టు మంగళవారం ప్రకటించింది. తక్కువ స్థాయి పన్ను వివాదాల పరిష్కారం కోసం ఈ పథకాన్ని కేంద్ర బడ్జెట్ 2024లో ప్రభుత్వం ప్రకటించింది. వివాదాస్పద పన్నులో 10 శాతం చెల్లించి సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలు కల్పించింది. గడువు తేదీ దాటిన తర్వాత, జనవరి 31 వరకు వివాదాస్పద పన్నులో 100 శాతం, లేదా, 25 శాతం ఆలస్య జరిమానా/వడ్డీ చెల్లించి సమస్యలను పరిష్కరించుకోవచ్చు. ఫిబ్రవరి 1 నుంచి పన్నులో 110 శాతం లేదా వడ్డీలో 30 శాతం చెల్లించి వివాదాలను పరిష్కరించుకోవాల్సి ఉంటుంది.

## కొండాపూర్ గెలాక్సీ అపార్ట్‌మెంట్ 9వ అంతస్తుల్లో మంటలు.. భయంతో పరుగులు తీసిన జనం



**హైదరాబాద్ పెన్ పవర్:** హైద్రాబాద్ లోని కొండాపూర్ లో భారి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. కొండాపూర్ లోని గాలక్సీ అపార్ట్ మెంట్స్ 9వ అంతస్తులో మంటలు చెలరేగడంతో అపార్టుమెంట్ వాసులు ఆందోళనకు గురయ్యారు. మంగళవారం (31 డిసెంబర్ 2024) గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు వ్యాపించినట్లు స్థానికులు చెబుతున్నారు. గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. ఇంట్లో ఉన్న ఫర్నిచర్ కు మంటలు అంటుకోవడంతో పొగలు వ్యాపించాయి. సిలిండర్ పేలిన సమయంలో పెద్ద ఎత్తున శబ్దం రావడంతో అపార్ట్ మెంటు వాసులు బయటకు పరుగులు తీశారు. గ్యాస్ సిలిండర్ పేలిన సమయంలో ఇంట్లో ఒకరు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఘటన సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అర్పుతున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## 'కొత్త సంవత్సరం'పై వీడియో విడుదల చేసిన రాజాసింగ్...

### కొత్త ఏడాది పేరుతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ఆందోళన

### బ్రిటీష్ పాలకులు జనవరి 1ని మనపై రుద్ది వెళ్లారని ఆగ్రహం

### ఉగాది మన కొత్త సంవత్సరమని పిలుపునిచ్చిన రాజాసింగ్




**హైదరాబాద్ పెన్ పవర్:**కొత్త సంవత్సరం పేరుతో వివిధ ఈవెంట్స్ అంటూ చాలామంది ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం పేరుతో గోవాకు, క్లబ్బులు, పబ్బులకు వెళ్లడం మంచిదేనా? ఇదేనా మన సంస్కృతి? అని ప్రశ్నించారు. జనవరి 1ని బ్రిటిష్ పాలకులు మనపై రుద్ది వెళ్లారని, దీంతో డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు ఈవెంట్స్ పేరుతో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు.
మనకు కొత్త సంవత్సరం జనవరి 1 కాదని, ఉగాది అని తెలిపారు. ఉగాది మన హిందువుల కొత్త సంవత్సరమని తెలిపారు. జనవరి 1న కొత్త సంవత్సరం పేరుతో మన భవిష్యత్తు తరాలకు విదేశీ సంస్కృతిని అలవాటు చేస్తున్నారని ధ్వజమెత్తారు. డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకు వేడుకల పేరుతో హిందువులు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. ఉగాది మన కొత్త సంవత్సరం అని మన భవిష్యత్తు తరాలకు చెబుదామని పిలుపునిచ్చారు. ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం జనవరి 1 మన కొత్త సంవత్సరం కాదన్నారు.

## ఎక్కడెక్కడ వర్షాలు కురుస్తాయి..
# చలి తీవ్రత ఎలా ఉంటుంది..



**హైదరాబాద్ పెన్ పవర్:**బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే.. అల్పపీడనం బలపడి శ్రీలంక దిశగా వెళ్లడంతో ఏపీలో వర్షం ముప్పు తప్పిందని తెలిపింది వాతావరణ శాఖ. ఇదిలా ఉండగా.. ఏపీలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తుండగా పలు ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగింది.అల్లూరి జిల్లాలోని పాడేరు ఏజెన్సీలో చలి తీవ్రత పెరిగింది... మంగళవారం ( డిసెంబర్ 31, 2024 ) పొగమంచు దట్టంగా అలుముకుంది. మినుములూరు, అరకు వంటి ప్రాంతాల్లో 12 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా.. పాడేరులో 14 డిగ్రీలు, చింతపల్లిలో 16.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపింది వాతావరణ శాఖ. ఈ క్రమంలో రానున్న మూడురోజుల పాటు ఉత్తరకోస్తాలో పొడి వాతావరణం ఉంటుందని.. దక్షిణ కోస్తాలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది వాతవరణ శాఖ. రాయలసీమ జిల్లాల్లో కూడా అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, మిగతా చోట్ల చలి తీవ్రత సాధారణంగా ఉండి.. పొడి వాతావరణం ఉంటుందని తెలిపింది వాతావరణ శాఖ.

# ఎస్సీ హాస్టల్లో నిద్ర... హైస్కూల్లో విద్యార్థులతో కలిసి యాదాద్రి జిల్లా కలెక్టర్ భోజనం



**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఈరోజు రాయగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు పెడుతున్న భోజనం బాగుందన్నారు. మధ్యాహ్న భోజనం వండుతున్న ఏజెన్సీ సభ్యురాలు కవితను అభినందించారు.

కలెక్టర్ హనుమంతరావు సోమవారం రాత్రి ఎస్సీ బాలుర హాస్టల్లో బస చేశారు. నారాయణపూర్ మండలంలోని హాస్టల్లో ఆయన నిద్రించారు. రాత్రి 9 గంటలకు హాస్టల్కు చేరుకున్న హనుమంతరావు... కిచెన్తో పాటు హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆ తర్వాత అక్కడే బస చేశారు.

# నూతన సంవత్సరాది జరుపుకొనే తొలి దేశం ఇదే... ఇంతకీ నూతన సంవత్సర ఘడియలు ఏ దేశంలో ఎప్పుడు?

- భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3.30 గంటలకే కిరిబాటిలో కొత్త ఏడాది ప్రవేశం
- పసిఫిక్ మహా సముద్రంలోని చిన్న ద్వీప దేశం కిరిబాటి
- ఆ తర్వాత టోంగా, సమోవా, ఫిజీ దీవుల్లో ఒకేసారి నూతన సంవత్సరం వేడుకలు
- కొత్త సంవత్సరాన్ని తొలిసారిగా జరుపుకొనే పెద్ద దేశాలు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా
- కొత్త ఏడాది చివరగా పలకరించేది బేకర్, హౌలాండ్ దీవులను
- ఇక్కడ సాయంత్రం 5.30 గంటలకు కొత్త సంవత్సరం వేడుకలు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ప్రపంచం కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టబోతోంది. నూతన ఏడాదికి స్వాగతం పలకడానికి భారత్ సహా అన్ని దేశాలు సిద్ధమయ్యాయి. అయితే, టైమ్ జోన్ ప్రకారం ప్రపంచంలోని అన్ని దేశాల కంటే ముందుగా కిరిబాటి దీవుల ప్రజలు ఇప్పటికే కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. భారత కాలమానం ప్రకారం ఇవాళ మధ్యాహ్నం 3.30 గంటలకు పసిఫిక్ మహాసముద్రంలోని కిరిబాటి దీవుల్లో కొత్త సంవత్సరం వేడుకలు ప్రారంభమయ్యాయి. పసిఫిక్ మహా సముద్రంలోని చిన్న ద్వీప దేశం కిరిబాటి. కిరిబాటిలో
అర్ధరాత్రి 12 గంటలైతే... భారత్లో మధ్యాహ్నం గం.3.30 అవుతుంది. ఆ తర్వాత ఒక గంట వ్యవధిలోనే దక్షిణ పసిఫిక్ లోని టోంగా, సమోవా, ఫిజీ దీవుల్లో ఒకేసారి కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకొంటారు.

పసిఫిక్ మహా సముద్ర ప్రాంత దేశాలు అన్నింటి కంటే ముందుగా ఇలా కొత్త సంవత్సరం వేడుకలను జరుపుకొంటాయి. సూర్యుడి చుట్టూ భూమి పరిభ్రమించే క్రమంలో మొదట భానుడి కిరణాలు ఆ దేశాల మీద పడటమే దీనికి కారణం. ఇక కొత్త సంవత్సరాన్ని తొలిసారిగా జరుపుకొనే పెద్ద దేశాలు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా. కివీస్లోని అక్లాండ్, వెల్లింగ్టన్ తో పాటు ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్బోర్న్, కాన్బెర్రా నగరాలు మొదట నూతన సంవత్సరానికి వెల్కమ్ చెబుతాయి.

కాగా, కొత్త సంవత్సరం చివరగా పలకరించేది బేకర్, హౌలాండ్ దీవులు. ఇక్కడ భారత కాలమానం ప్రకారం రేపు సాయంత్రం 5.30 గంటలకు కొత్త సంవత్సరం వేడుకలు జరుగుతాయి. భూగోళం అంచుల్లో ఉండే ద్వీప దేశాలివి.

# లైఫ్లో బోల్డన్ని ఎంజాయ్‌మెంట్స్ ఉన్నాయి.. డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్!

- మన కోసం బ్రతికేవాళ్లు ... మనల్ని ప్రేమించేవాళ్లు ఉన్నారంటూ ప్రభాస్ వీడియో
- డ్రగ్స్‌కు నో చెప్పాలని పిలుపు
- డ్రగ్స్‌కు ఎవరైనా బానిసలైతే అధికారులకు సమాచారమివ్వాలని సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:**సినీ నటుడు ప్రభాస్ డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా ఓ ప్రచార వీడియోను విడుదల చేశారు. “మన కోసం బ్రతికేవాళ్లు ఉన్నారు... ఈ డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్” అంటూ వీడియోలో సందేశం ఇచ్చారు. రేపు జనవరి 1 కాబట్టి ఈరోజు రాత్రి ఈవెంట్స్ ఉంటాయి. ఇలాంటి సమయంలో ఓ సందేశంతో ప్రభాస్ వీడియో వచ్చింది.“లైఫ్లో మనకు బోల్డన్ని ఎంజాయ్‌మెంట్స్ ఉన్నాయి... కావాల్సినంత ఎంటర్టైన్‌మెంట్ ఉంది... అలాగే మనల్ని ప్రేమించే మనుషులు... మన కోసం బ్రతికే మనవాళ్లు మనకు ఉన్నప్పుడు ఈ డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్?” అంటూ వీడియోను విడుదల చేశారు.

డ్రగ్స్‌కు నో చెప్పండి... అలాగే మీకు తెలిసిన వాళ్లు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలైతే తెలంగాణ ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ (87126 71111)కు ఫోన్ చేయాలని ఆ వీడియోలో సూచించారు. డ్రగ్స్‌కు బానిసైన వారు పూర్తిగా కోలుకునే విధంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.

# సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్లాన్ లో ఉన్నారా..?
# జనవరి 9 నుంచి 6432 స్పెషల్ బస్సులు..

**హైదరాబాద్ పెన్ పవర్:**సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పండుగను దృష్టిలో ఉంచుకొని 6432 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు ప్రకటనలో తెలిపింది.




సంక్రాంతి పండుగ అంటే వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు తమ సొంతూళ్లకు వెళ్లి పండుగ ఘనంగా నిర్వహిస్తుంటారు. గత ఏడాది 4484 ప్రత్యేక బస్సులను నడపాలని ప్లాన్ చేయగా.. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా 5246 బస్సులను నడిపాల్సి వచ్చింది. గత సంక్రాంతి అనుభవం దృష్ట్యా ఈసారి 6432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9వ తేది నుంచి 15 వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని తెలిపింది. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను నియమించింది.

ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక బస్సులు:

అదేవిధంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ప్రధానంగా అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమండ్రి, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. అలాగే, తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగుపయనమయ్యే వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది.

తెలంగాణ ప్రాంతాలకు ఎలక్ట్రిక్ బస్సులు:

ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులో ఉంచే ఏర్పాట్లు చేస్తున్నారు టీజీఎస్ఆర్టీసీ అధికారులు. సంక్రాంతి పండుగకు బస్సుల నిర్వహణ టీజీఎస్ఆర్టీసీకి ఎంతో కీలకమని, ఆ మేరకు పూర్తిగా సన్నద్ధం అయినట్లు యాజమాన్యం తెలిపింది. హైదరాబాద్ లోని రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంది.

ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను www.tgsrtcbus.in వెబ్ సైట్ లో చేసుకోవాలని పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని సూచించింది.

# వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో తిరుమలలో ఏర్పాట్లు ముమ్మరం

- తిరుమలలో జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు
- భక్తులు భారీగా తరలివస్తారని అంచనా
- జనవరి 9 నుంచి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ




**హైదరాబాద్ పెన్ పవర్:**వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో తిరుమలలో 2025 జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నారు. 10 రోజుల పాటు సాగే వైకుంఠ ద్వార దర్శనాల కోసం, సర్వదర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద టీటీడీ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. టీటీడీ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో క్యూలైన్లు, షెడ్లు, బారికేడ్లు, తాగునీరు, టాయిలెట్లు, భద్రత తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు.

కాగా, జనవరి 10, 11, 12 తేదీల్లో వైకుంఠ ద్వార దర్శనం కోసం జనవరి 9వ తేదీ ఉదయం 5 గంటల నుంచి తిరుపతి, తిరుమలలో టోకెన్లు జారీ చేస్తారు. తిరుపతిలోని 8 కేంద్రాల్లో 87 కౌంటర్లు, తిరుమలలోని 4 కౌంటర్ల ద్వారా మొత్తం 1.20 లక్షల టోకెన్లు జారీ చేస్తారు.

ఇక మిగిలిన రోజుల్లో (జనవరి 13 నుంచి 19 వరకు) వైకుంఠ ద్వార దర్శనం కొరకు జనవరి 12, 13, 14, 15, 16, 17, 18 తేదీల్లో టోకెన్లు జారీ చేస్తారు. టోకెన్లు ఉన్నవారు మాత్రమే దర్శనానికి రావాలని టీటీడీ స్పష్టం చేసింది.

అదే సమయంలో, వైకుంఠ ద్వార దర్శనం జరిగే 10 రోజుల పాటు సిఫార్సు లేఖలను అనుతించబోమని టీటీడీ ఇప్పటికే ప్రకటించింది. అయితే, ప్రోటోకాల్ ప్రముఖులు స్వయంగా వస్తే మాత్రం వారిని దర్శనానికి అనుమతించనున్నారు. ఇక, పసిబిడ్డల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ దళాల సిబ్బంది, ఎన్నారై తదితర కేటగిరీల భక్తులకు ప్రత్యేక దర్శనాలను కూడా ఈ 10 రోజుల పాటు రద్దు చేశారు.

## హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో అగ్ని ప్రమాదం



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రాజరాజేశ్వరి కాలనీలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లోని తొమ్మిదో అంతస్తులో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విషయం తెలియగానే ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసింది.గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే అగ్ని ప్రమాదం జరిగినట్లుగా స్థానికులు చెబుతున్నారు. ప్రమాద తీవ్రతకు అపార్ట్‌మెంట్ వాసులు భయంతో తమ నివాసాల నుంచి బయటకు వచ్చారు.

## పేరు మార్చుకున్న ఎలాన్ మస్క్.. ఆ పేరుకు అర్థమేంటని వెతికే పనిలో నెటిజన్లు!



**హైదరాబాద్ పెన్ పవర్:** స్పేస్ ఎక్స్, టెస్లా సీఈవో, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తన పేరును మార్చుకున్నారు. తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్)లో తన పేరును మస్క్‌కు బదులుగా 'కేకియస్ మాక్సిమస్'గా మార్చుకున్నారు. ఇది చూసిన నెటిజన్లు ఆ పేరుకు అర్థం ఏంటా...? అని వెతికే పనిలో పడ్డారు. అలాగే తన ప్రొఫైల్ పిక్‌ను కూడా మార్చేశారాయన. 'పెపే ది ఫ్రాగ్' మీమ్‌ను తన ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకున్నారు. అయితే, కేకియస్ అనేది ఓ క్రిప్టో కరెన్సీ టోకెన్. పలు బ్లాక్ చెయిన్ ప్లాట్‌ఫామ్స్‌లో అందుబాటులో ఉంది. ఇది ఇటీవల క్రిప్టోకరెన్సీ మార్కెట్‌లో పెట్టుబడిదారులు, ఔత్సాహికుల దృష్టిని బాగా ఆకర్షించింది. డిసెంబర్ 27 నాటికి కేకియస్ దాదాపు 0.005667 డాలర్ల వద్ద అమ్ముడవుతుండగా.. 24 గంటల్లోనే ఏకంగా 497.56 శాతం పెరుగుదలను నమోదు చేసింది.ఇదిలాఉంటే.. ఎలాన్ మస్క్ ఇటీవలే ఓ అరుదైన రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. ఆయన వ్యక్తిగత సంపద ఏకంగా 400 బిలియన్ డాలర్ల మార్కును దాటేసింది. ఇప్పటిదాకా ఈ మైలురాయిని ఎవరూ అధిగమించలేదు. దీంతో ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి వ్యక్తిగా మస్క్ నిలిచారు. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజా వివరాల ప్రకారం మస్క్ సంపద విలువ 447 బిలియన్ డాలర్లకు చేరింది.

# న్యూఇయర్ ఇలా స్టార్ట్ చేయండి..టార్గెట్స్ రీచ్ అవ్వండి

**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూ ఇయర్ ని ఫ్రెష్ గా స్టార్ట్ చేయాలని అందరూ అనుకుంటారు. మనల్ని మనం రీసెట్ చేసుకోడానికి న్యూ ఇయర్ లాంటి స్పెషల్ డేస్ ఫ్రెష్ స్టార్ట్ చేయొచ్చు. మంచి ఉత్సాహాన్నిస్తాయి. అందుకే కొత్త సంవత్సరంలో అడుగు పెట్టేముందు కొన్ని చిన్న చిన్న మార్పులు చేసుకుంటే న్యూ ఇయర్ను ఫ్రెష్ స్టార్ట్ చేయొచ్చు.
న్యూక్లియర్ కోసం పెద్దపెద్ద రెజల్యూషన్స్ పెట్టుకోవడం మామూలే.. అయితే వాటితో పాటు మొబైల్ లో పనికిరాని యాప్స్ డిలీట్ చేయడం. వంటగదిని శుభ్రంగా క్లీన్ చేసుకోవడం లాంటి చిన్నచిన్న మార్పులతో ఇయర్ను మరింత కొత్తగా మలుచుకోవచ్చు. అదెలాగంటే..




### కొత్త బుక్స్‌తో ..

కొత్త సంవత్సరంలో కొన్ని కొత్త బుక్స్ కొనడం ద్వారా న్యూ ఇయరు కొత్త ఆలోచనలతో మొదలు పెట్టొచ్చు. అలాగే షెల్ఫ్ లో చదివేసిన పుస్తకాలు, అవసరం లేని పుస్తకాలు కూడా చాలానే ఉంటాయి. వాటన్నింటిని ఒకసారి రీ చెక్ చేసుకుని పనికొచ్చేవి ఉంచుకుని అవసరంలేనివి ఎవరికైనా ఇచ్చేయొచ్చు. షెల్ఫ్ లో మంచి పుస్తకాలు ఉంటే వాటిని చూసినప్పుడల్లా కనీసం కొన్ని పేజీలైనా చదవాలనిపిస్తుంది. అలాగే అంతకుముందు బుక్ రీడింగ్ హ్యాబిట్ ఉండి ఇప్పుడు మానేసిన వాళ్లు న్యూ ఇయర్ సందర్భంగా మళ్లీ రీస్టార్ట్ చేయొచ్చు.

### కాంటాక్ట్స్‌లిస్ట్

న్యూ ఇయర్ లో చేయాల్సిన మరో ముఖ్యమైన పని.. కాంటాక్ట్ లిస్టు చెక్ చేయడం. ఫోన్లో... రెండు మూడు సంవత్సరాల నుంచి మాట్లాడకుండా ఉన్న కాంటాక్ట్స్ ఎన్నో ఉంటాయి. వీలు చూసుకుని వాటన్నింటినీ డిలీట్ చేయడం బెటర్. అలాగే అందులో మాట్లాడి చాలాకాలం అయిన పాత ఫ్రెండ్స్ కూడా ఉండే ఉంటారు. వాళ్లందరిని ఒకసారి పలకరించడం వల్ల పాత స్నేహాలను ఒకసారి గుర్తు చేసుకున్నట్లు ఉంటుంది.

### జంక్ మెయిల్స్

చాలామంది మొబైల్స్ లో డజన్ల కొద్దీ పనికిరాని మెయిల్స్ వస్తుంటాయి. మనం సబ్స్క్రైబ్ చేయకపోయినా వాటంతటనే మెయిల్ లిస్టులో వచ్చి చేరుతుంటాయి. వీటి వల్ల ఏది ఇంపార్టెంట్ మెయిల్, ఏది కాదో అర్థమవడానికి టైం పడుతుంది. అందుకే కాస్త తీరిక చేసుకుని అనవసరమైన మెయిల్స్ అన్నింటినీ అన్ సబ్‌స్క్రైబ్‌చేస్తే అచ్చంగా మనకు పనికొచ్చే మెయిల్స్ నే మెయిల్ టెక్స్‌లో చూసుకోవచ్చు.

### కిచెన్ శుభ్రంగా..

కిచెన్ శుభ్రంగా ఉంటే ఇంట్లో మూడ్ బాగుంటుంది. పైగా హెల్దీ కూడా. అందుకే న్యూ ఇయర్ కి ఒక రోజు ముందైనా ఇల్లంతా శుభ్రంగా క్లీన్ చేసుకుంటే బెటర్. ముఖ్యంగా కిచెన్.
వంటగదిలోని ప్రతీ మూల నీట్‌గా ఉంచుకోవడం వల్ల చాలావరకూ హెల్త్ ఇష్యూస్ రాకుండా చూసుకోవచ్చు. అలాగే కొత్తకొత్త వంటలు చేయడానికి కూడా ఇంట్రెస్ట్ వస్తుంది.

### అందమైన ఇంట్లో..

న్యూ ఇయర్ స్పెషల్ గా ఒకసారి ఇల్లంతా నీట్ గా డెకరేట్ చేస్తే.. ఇంట్లో కొత్త ఉత్సాహం. వస్తుంది. కాస్త సమయం కేటాయించి వార్డ్ రోబ్, హాల్, బెడ్రూంను నీట్ గా డెకరేట్ చేసుకుంటే ఇల్లంతా అందంగా కనిపిస్తుంది. ఇంటిని శుభ్రం చేయడం వేరు. డెకరేట్ చేయడం వేరు. ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా ఉంటే మనసు ఎంత గందరగోళంగా ఉంటుందో తెలిసిందే. అందుకే జనవరి ఒకటి నుంచి ఇల్లు ఎప్పుడూ అందంగానే ఉంచాలి అని నిర్ణయించుకుంటే 2025అంతా అందంగా మారుతుంది.

### అప్పులు వద్దు

న్యూ ఇయర్ లో చేయాల్సిన పనుల్లో మరో ముఖ్యమైన పని అప్పులు తీర్చేయడం ఏదైనా చిన్న చిన్న అప్పులు లాంటివి ఉంటే 2024లోనే వాటిని తీర్చేయడం బెటర్. అప్పులు ఉంటే ఎప్పటికైనా టెన్షనే. అందుకే వీలైనంత త్వరగావాటిని తీర్చేయాలి. అలాగే కొత్త సంవత్సరంలో కొత్త అప్పులు చేయకుండా జాగ్రత్తపడాలి. యాప్స్ డిలీట్ పాత సంవత్సరంతో పాటే కొన్ని యాప్కు కూడా గుడ్ బై చెప్పేయడం బెటర్. ఎప్పటినుంచో వాడకుండా ఉన్న యాప్స్ పాటు మన టైంను బాగా తినేసే సోషల్ మీడియా యాప్స్, గేమింగ్ యాప్స్ ను కూడా దూరం పెట్టడం మంచిది. కొత్త సంవత్సరంలో మొబైల్ కు ఎంత దూరంగా ఉంటే అంత ప్రశాంతంగా సమయం గడపొచ్చు..

### మరింత అందంగా

ఎవరిని వారు రీసెట్ చేసుకోవడంలో అందం కూడా ముఖ్యమే. న్యూ ఇయర్ లో కొత్త హెయిర్ స్టైల్ లేదా కొత్త డ్రెస్సింగ్ స్టైల్ ను ట్రై చేయొచ్చు. అలాగే చాలామంది ఫ్యాషన్ ని అంతగా ఫాలో అవ్వరు. మనసులో ఫాలో అవ్వాలని ఉన్నా సిగ్గుతో మొహమాటపడుతుంటారు. అందుకే ఈ న్యూ ఇయర్ నుంచి కాస్త బిడియాన్ని పక్కన పెట్టి ఫ్యాషనబుల్ గా ఉండడం ఎలాగో ట్రై చేయొచ్చు. ఈ రోజుల్లో అందం విషయంలో కేర్ తీసుకుంటేనే నలుగురిలో ట్రెండీగా కనిపిస్తాం.

### ఆరోగ్యం

ఇకపోతే మార్చుకోవాల్సిన అలవాట్లలో అన్నింటికంటే ముఖ్యమైంది హెల్త్ కేర్.. పోయిన సంవత్సరం న్యూ ఇయర్‌కు బరువు తగ్గాలనో, ఫిట్ గా ఉండాలనో.. ఇలా ఏదో ఒక హెల్త్ పరమైన రిజల్యూషన్ పెట్టుకునే ఉంటారు. అప్పుడు అది ఎంతవరకూ ఫాలో అవ్వగలిగారో చెక్ చేసుకోవాలి. ఒక వేళ మధ్యలో ఆపేసినట్లయితే ఈసారి అలా కాకుండా జాగ్రత్త పడాలి. జీవితంలో ఎంత ప్లానింగ్ ఉన్నా, ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఆరోగ్యంగా లేకపోతే అవన్నీ వృధానే. అందుకే న్యూ ఇయర్లో మరింత హెల్దీగా ఉండాలని ఇప్పుడే నిర్ణయించుకోవాలి.

### ఇయర్ బడ్జెట్

మనీ మేనేజ్ మెంట్ ఎప్పుడూ ఒక ఛాలెంజ్ లాంటిదే. డబ్బుని ఎంత ఫాస్ట్గా ఖర్చు చేసినా అప్పుడప్పుడు కాస్త అటు ఇటు అవ్వడం సహజం. అందుకే ఈ సారి ఇయర్ బడ్జెట్ వేసుకొని దానికి తగ్గట్టుగా ప్లాన్ చేయొచ్చేమో ట్రై చేసుకోవాలి. నెలకు వచ్చే శాలరీ, అందులో దేనికి ఎంత శాతం ఖర్చు పెట్టాలో ఒక బడ్జెట్ రెడీ చేసుకోవాలి. దాంతోపాటీ సేవింగ్స్, ఇన్వెస్ట్ మెంట్స్ కోసం కూడా కొంత కేటాయించాలి.

# టాక్ ఆఫ్ ది ఇయర్ : ఫాంహౌస్ నుంచి కదలని కేసీఆర్.. రాజ్యాంగానికి మొక్కిన మోడీ..

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఏడాది బీఆర్ఎస్ ను కష్టాల పాలు చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ మార్కు మార్పు మొదలైంది. భారత రాజ్యాంగం పూజలందుకుంది. మోదీ 3.0 మొదలైంది. మూసీ పంచాదితో నది ఒడ్డున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కునుకు తీశారు. ఓటమి బాధ కేసీఆర్ ను ఫాంహౌస్ కు పరిమితం చేసింది. బండి సంజయ్ కరీంనగర్ నుంచే తన వాయిస్ వినిపించారు.




### రాజ్యాంగానికి మొక్కింద్రు:

బీజేపీ ప్రభుత్వం కొత్త రాజ్యాంగాన్ని తేవాలని చూస్తోందని, రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తోందని కాంగ్రెస్ చేసిన ప్రచారం మోదీని ఇరకాటంలో పడేసింది. రాహుల్ గాంధీ కూడా రాజ్యాంగాన్ని చేబూని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాము రాజ్యాంగానికి వ్యతిరేకం కాదని చెప్పేందుకు బీజేపీ చేసిన ప్రయత్నాలను ప్రజలు నమ్మలేదు. ఫలితంగా లోక్ సభలో బొటాబొటి మెజార్టీతో విజయం సాధించింది. ఎన్డీఏ పక్ష నేతగా ఎన్నికైన మోదీ సమావేశంలోనే రాజ్యాంగానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించారు. రాజ్యాంగానికి మొక్కి.. స్ఫూర్తికి కట్టుబడి ఉంటామని భరోసా ఇచ్చారు.

### గాలిమోటర్ల రేవంత్ చక్కర్లు:

ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్ రెడ్డి అధికారిక పర్యటనలను విస్తృతం చేశారు. హెలికాప్టర్ లో వెళ్లి సభలు, సమావేశాలు నిర్వహించారు. దీంతో పాటు అమెరికా, దక్షిణ కొరియా, బ్రిటన్ లో పర్యటించి పెట్టుబడులను తెచ్చారు. అదే సమయంలో తరుచూ ఢిల్లీకి వెళ్లడం.. హాట్ టాపిక్ గా మారింది. అధిష్టానం నుంచి పిలుపు రాగానే ఢిల్లీ బయల్దేరి వెళ్లడం విమర్శలకు తావిచ్చింది. ఆయన వెళ్లిన ప్రతి సారీ కేంద్ర మంత్రులను కలుస్తూ రాష్ట్రానికి రావాల్సిన నిధులపైనే చర్చించారని కాంగ్రెస్ క్లారిటీ ఇచ్చింది.

### ఫాంహౌస్ నుంచి బైటికెళ్లని కేసీఆర్:

పదేండ్ల పాటు సీఎంగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ ఫాంహౌస్ కు పరిమితమయ్యారు. గతేడాది జరిగిన ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత కుంగిపోయిన ఆయన ఫాంహౌస్ కే పరిమితమయ్యారు. తర్వాత కాలు జారిపడటంతో ఫ్రాక్చర్ అయ్యింది. సర్జరీల తర్వాత ఈ ఏడాది జూలై 15న అసెంబ్లీకి వచ్చి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే నెలలో 25వ తేదీన బడ్జెట్ సమావేశానికి వచ్చిన కేసీఆర్.. ఆ తర్వాత అసెంబ్లీకి రాలేదు. ప్రధాన ప్రతిపక్ష నేతగా ఎన్నికైన ఆయన అసెంబ్లీకి రాకపోవడం వివాదాస్పదంగా మారింది. 1 అధికార పక్షం సవాలు విసురుతున్నా సారు బయటికి రాకపోవడం టాక్ ఆఫ్ ది ఇయర్ గా నిలిచింది.

### మూసీ ఒడ్డున పండుకున్న కిషన్ రెడ్డి:

మూసీ పునరుజ్జీవం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కలిసొచ్చింది. మూసీ పునరుజ్జీవాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ ఆయన ఒక రోజు మూసీ నిద్ర నిర్వహించారు. మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలు మురుగుతో సహవాసం చేస్తున్నారని, రోగాల పాలవుతున్నారని, దమ్ముంటే ఒక రోజు మూసీ నదీ తీరంలో నివసించాలన్న సీఎం రేవంత్ రెడ్డి సవాలును స్వీకరించిన కేంద్ర మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి మూసీ ఒడ్డున ఉన్న దాదాపు 18 ప్రాంతాల్లోని పేదల ఇండ్లలో కాషాయ లీడర్లు నిద్రించారు.

### కరీంనగర్ నుంచే లొల్లి జేస్తున్న బండి:

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా హల్ చల్ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తన అడ్డాను కరీంనగర్ కు మార్చారు. అక్కడి నుంచి కీలక పోరాటాల్లో పాల్గొంటున్నారు. హైదరాబాద్ కు పెద్దగా రావడం లేదు. కీలకమైన సవాళ్లు, ప్రతి సవాళ్లకు కేరాఫ్ గా కరీంనగర్ నే మార్చేశారాయన. పనిలో పనిగా తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష రేసులో లేనని చెప్పారు. కరీంనగర్ కేంద్రంగా జరిగిన దీక్షలు, ఆందోళనల్లో పాల్గొన్నారు. ఎప్పటికప్పుడు కేటీఆర్, కేసీఆర్ పై విరుచుకు పడుతూ తనదైన శైలిని కొనసాగించారు.